చిత్రకథ

"ఆత్మను పరంగా రావట్యాన్! సంసారం లేదు గుర్తిస్తున్న సుఖమూ, అనంత తృషిత నేత్రాలూ తన్నుకుంగా అనినే! అను కుంటూ చేతిలో ఉన్న ఆంబేలన్ నామాన్లు వేస్కొళ్ళతో ఫారెన్ పెప్పులో ఎట్టుకొని కడు గుతూ ఆలోచనలలో కిండ్లుకుందు న్నుసంగా అవుపిస్తున్న రామకృష్ణ డాక్టర్ మూర్తిని చూస్తూ చేతిలో పని అల్లాగే ఎడిచేసి నుంచు న్నాను. కిటల్ కింద నో గుడిగుడ శబ్దం చేస్తూ నీళ్ళను వేడెక్కిస్తూంది వేస్కొళ్ళలో కలిసిన డెట్టాల్ వాసన గదింతా నిండుకుపోయి సర్వదా అసహ్యమూ వెగటూ కలిగిస్తూ, నీవని ఇదే అని చెబుతూ బాధ పెడుతూంది.

"సర్! సర్! డాక్టర్ కేస్ నాతఃహాలను అపిండి! తొంగా ఆయన ఉండేగదిలో వెళ్లి నుంచున్నాను

"ఈ పేషెంట్‌ను కదలకుండా చూడు! కదిలాడంటే, కట్లు విడిపోయి నెత్తురు కారిపోతుంది! అసలే నెత్తురు లేని బుర్ర!

"అల్లాగే."

"ఏన్నెందో నెంబరుకు యిక్కడు ముందు బాలిలెట్లు ఇవ్వు. నిన్న నువరో మందు తరువాత ఇవ్వారట! ఇవాళ ఆ పొరబాటు రానీకు! అదల్లా ఉండనీయ్! నిన్న డ్యూటీ ఎవరిది?"

"సరోజ నీది."

"ఓ! ఆమె! ఈ పొరబాటు ఆమెవల్లనే కిగి ఉంటుందని అప్పుడే అనుకున్నా! రతిమ్మా వాళ్ళికంతా వొట్లు సన్నగా వుండ గా వంగేందుకు అనుకూలంగా ఉండగా!"

బిగ్గరగా నవ్వుకున్నాడు డాక్టరు!

అతని నవ్వులో నేను పాలుపంచుకోలేక పోయాను! కనీసం అతని ముఖం—ఆస్త మానమూ కండ్లక్కనుపించే ఆ ముఖము, దానికోసమే ఆతురతపడే దాన్ని అంత దగ్గరలో ఉన్నా చూస్కోక పోయాను! ఓనాడు ఈ ముఖంలోనే చిరునవ్వులు చిందుతూంటే ఆ వెలుగులు గుండెల్లో పదిలంగా నింపుకున్నాను! అనాదే నవ్వుకోవరమే పిచ్చెత్తి ఎప్పుడెప్పుడు పాయింకలమవుతుందా అని ఆతురతతో కనిపెట్టున్నాను. ఆ ముఖం కనిపించకపోతే కన్నీళ్ళ పర్యంతమయిన రోజులున్నాయ్! ఈనాడు ఇంత దగ్గరలోనే ఉన్నా కదలింపలేదు సరికదా విచారంలో మునిగి పాత జీవితాన్ని జ్ఞాపకంచేస్తూ కత్తి కోతలాగా బాధపెడుతూంది.

అతని నేత్రాల్లోకి ఏమాత్రం చూసినా దొరకిపోతా ననేభయం పీకుతూ ఉండేది. ఈ భయంవల్లనే మౌనాన్ని పాటించాల్సి వస్తూంది.

ఈ విశాల విశ్వంలో నే నంత మరిచిపోదగ్గిదాన్నికాదు రామకృష్ణకు! కానీ నన్ను మరచిపోయాడు! నా నీడకొరకు కలవరించి పోతున్నాడు! ఇంత దగ్గరలోనూ గుర్తు పట్టలేకపోతున్నాడు! దూరంగా ఉండనే దావించి బాధతో మెలిపడుతున్నాడు!

అస్తమానమూ జపించాల్సిన అమూల్య వస్తువునూ కాదుగా! దూరప్రయాణం పోయిన్న బాటసారికి మార్గమధ్యే చక్కగా వసతి కల్పించి అక్కడున్న రెండునాళ్ళు సదుపాయంగా ఆప్యాయంగా మాటాడి, అయాచిత స్నేహం ఏర్పరుచుకున్న వాళ్ళను ఏ మానవుడూ త్వరగా విస్మరించలేడు! అకారణం వల్లనే రామకృష్ణ నన్ను మరచిపోడు! ఎవరూ గత జీవిత మహాకావ్యము పుటలు ఏనాడో ఒకనాటి ఇంత సాయంకాలంలో కాస్సేపు తిరగవేయకుండా ఉండరని నా విశ్వాసం! తృప్తపడిపు నీలాకాశపు గాజు వారిన వెలుగులోకి చూస్తూ ఆనాత ఉదంతాలు రామకృష్ణ ఆనుకోతు నాకుమల్లె.

డాక్టరు బూట్లు చప్పుడు చాలా సేపటి క్రిందనే ఆగిపోయింది! వెన్నెలలేని రాత్రిలో ఆకాశం క్రింద ఏడుకొని మగత నిద్రలో ఒక్కసారన్న 'కమలా' అని పిలువడు? అతని హృదయంలోంచి వచ్చేపేరు విని ఎంతకాలమయిందో?

జానకి నిద్రమైకంలో కవరిపేస్తున్నాడు వారు దీనాతిదీనంగా చేసుకుంటున్నారు. నిద్రపోతూ విన్నైనా వినిపిస్తుంది కదా మాటలు! కొంచెం చెవుడూ ఉండాలి! నేను వెళ్ళి పిలిచాను, కంట్లు నులుముకుంటూ లేచి 'కమల అమ్మగారివి' అని నాలుగు వైపులా చూశాడు. అమ్మ దగ్గరికి సర్వమూ బోధపడింది.

'ఏమ్మా డాక్టరును లేపుకు వచ్చేదా?'

'ముందువాళ్ళను పరాండాలోకి రిమ్మను తాం తీసి?' అని నేను వెళ్ళిపొయ్యాను!

రోగి మూలిగే మూలుగులు నిశ్శబ్దనిశిలో చాలా దూరానికి, సకారణంవల్లనైనా నిద్ర మేలుకొనిఉంటే; వాళ్ళ చెవుల దాపుచేరి కాలి కలిగిస్తూ ఉన్నాయి! ఆమెను మెల్లగా జానకి సాయంతో పరండాలో పడుకోపెట్టారు!

డాక్టరు రామకృష్ణ ఆకు చెట్టులను నమ్మడు చేసుకుంటూ సిగరెట్ తాగుతూ తుకీరాం వెంబడివస్తున్నాడు!

డాక్టరుతో మాటాడాల్సిన మాటలు మాటాడి రోగితాలూకువ్యక్తి "మిమ్ములను పిలుస్తున్నారు అమ్మా" అని చేతులు కట్టుకొని మంచి మోతాదు వినయంతో అన్నాడు! అంత వినయం చూపకుంటే హాస్పిటల్ తాలూకు ఏదుష్ట గ్రహమన్న చక్రించి అర్ధరాత్రిపూట మరీ దుస్థితి కలిగిస్తారనే భయం అయ్యి ఉంటుంది బహుశా!

"ఇప్పుడే వయినా బెట్టుకాళీగా ఉన్నాయ్యా" అన్నాడు డాక్టరు గోడ్రెజ్ తీరువాతెరచి స్టెత్ స్కోపూ, ధర్మామీటరూ తీసుకుంటూ.

"వార్డ్‌ను కనుక్కోవాలిసార్! హెడ్ రౌండ్సుమీదఉన్నది పిలువమంటారా?

గడియారం చూస్తూ దాదాపు వంన్నెడైంది. ఈ కాస్త సేపు అక్కడే ఉంటుందిలే రేపు డి. యమ్ ఓ. చూసుకుంటాడు! వేస్కొళ్ళు తీసుకురా అని రోగి దగ్గరకుపోయి డాక్టరు పరీక్ష చేస్తున్నాడు డాక్టరు బాగా పరీక్షచేసి వేస్కొళ్ళలో మందు. కలిపి ఆమెగొంతులో పోసి వెళ్ళి పోయాడు.

వన్నెందు గంటలు హాస్పిటల్ గడియారం కొట్టింది! నాయ్యూటీ అయిపోయింది! రోగులందరినీ ఒక్కసారి చూసి చెంపరేవర్ నోట్ చెయ్యాల్సిన వాళ్ళకు నోట్ చేసి వచ్చి కుర్చీలో కూర్చునే రెండో ఆమె కోసం ఎదురుచూస్తున్నాను!

2

'డాక్టర్'

అబ్బా! వంపేస్తున్నాడు! రాత్రిలేదు పగలూ లేదు! ఏంకొంప మునిగిందో తెలీదు అక్కడ అంతమంది డాక్టర్లు ఉన్నా నేనే కావాల్సి వచ్చానూ?

'ఎవరో రోవరికి దయచెయ్యండి' అన్నాను చిరాగ్గా. పెద్ద సైజు బూట్లువాగా నేలమీద రాస్తూ కష్టం చేస్తూ వచ్చాడు ఆనందరావు!

"ఉష్! నిన్నటోయ్! ఎవరో రోగితాలూకు మనిషి వనుకుని గాబరా పడిపోయాను!"

"మేమే డాక్టర్ సాహెబ్!"

"దారితప్పి వచ్చావ్ ఆనందరావ్!"

"ఊహూ! సరిగ్గా హాస్పిటల్ ప్రిమిసిస్‌లోకి వచ్చి మీ బంగళాకి వస్తున్నాను! ఎక్కడా తప్పినట్లు లేదే! ఈ తడవమాత్రం పెద్ద నందేశం మోసుకవచ్చానోయ్ మీ అమ్మగారి దగ్గరనుండీ!"

"నాకు తెలుసులే నీవు ఊరికే రావని! మా అమ్మ నందేశాలే తోడు నీ వంచతంత్రమూ, హితోపదేశమూ, ఉండనే ఉన్నయ్! ఇంకేం చిత్తు చిత్తు చేస్తానన్న మాట!"

కుర్రాణ్ణి పిలిచి కాఫీ తెమ్మన్నాను! ఇద్దరమూ కాఫీ తాగి సిగరెట్లు ముట్టించి కూర్చున్నాము. ఆనందరావు మా అమ్మ చెప్పిన మాటలు ఏకరువుపెట్టే ప్రయత్నంలో ఉన్నాడు. ఆమె ఏం చెప్పి వుంటుంది? అంతా పాతదే! అధేమీ నాకు తెలీందుకాదు!

ఆనందరావు లెటర్ హెడ్ లాగి శెలవురాని చేబ్రాలు చెయ్యమని కూర్చున్నారు కండ్లు మూసుకొని చేబ్రాలు చేశాను! ముక్కుపోయాటు శెలవు పెట్టమంటే చెప్పకుండా అలిగి వెళ్ళి పోయ్యాడు ఆనందరావు! ఆడపిల్లలూ వీడు అలుగుతాడు! సామాన్యంగా ఆడపిల్లలూ అలగడం మానేశారు ఇప్పుడు!

"శెలవు పెట్టకుంటే ఈమాటూ అలిగి పారిపోతావా ఆనంద్!"

"ఊహూ! అసలు శెలవు పెట్టావ్‌గా! ఇప్పు డా గొడవ ఎందుకూ?"

ఉరిమీదకు ఆనందరావ్ లాక్కుపోయాడు! కాళ్ళల్లో పత్తువ ఉండేందదాకా తిరిగి, కారే చెమటలతో, వొళ్ళునిండా, బూట్లనిండా దుమ్ముకొట్టుకొని వచ్చాము క్వార్టర్లలోకి! ఐండివాడు, ఆనందరావు కొన్ను సామాన్లు హాల్లో తెచ్చిపెట్టి వెళ్ళిపొయ్యాడు!

ఆదుకయట మందాలమీద పడుకొని, ఆకాశంకేసి చూస్తూ, సిగరెట్ దూరంగా పారేసి చటుక్కున "మీ అమ్మమాటలు లక్ష్యం చెయ్యడం మంచిదోయ్! ఆమె మాటలు విండంవల్ల నష్టమేమీ లేదుగా! ఆవ లామె ఏం చెప్పింది? పెండ్లి చేసుకోమనేనా? ఇదేమంత శిష్టం?" అని ఆనందరావు అన్నాడు ఉపన్యాసం పక్కీ తొక్కిందే. ఆనందరావు హితబోధ అనుకుంటూ వింటున్నాను!

"ఏ పెండ్లి కోసర మెంత బెంగిలిపోతోందో ఆలోచించు! అయినా ఆమె తప్ప మరెవరు పీకయినా ఉన్నారు? ప్రాక్టీసు గోడవతో మీ అన్నయ్య ఊరికి నలుపూలోలేడు ఇహ మీ వదిన పిల్లల పెపంతకం తో సతమతమవుతుంది! మరి ఎవరున్నారు?

"అయితే, ఏం చెయ్యమంటావ్?"

"నా వెంబడి వచ్చేయ్! మీఅమ్మ సిద్ధంగా ఓ పిల్లను చూసిపెట్టింది. చప్పున ముడి పెట్టుకోరాదూ?

"అదే మంచిదంటావా?"

"ఓ దివ్యమైందని గూడా అంటాను! కావల్సి వస్తే!", నీకు తెలీని విషయం ఉంది ఆనందరావ్! అది బంగారుబాతమంత లోతు అయింది. హిమాలయాలంత ఎత్తయింది, ఆకాశమంత విశాలమయిందీ నా ఉద్దేశంలో! ఈ గుప్పిడినుండే అంగుళం అయినా ముందుకుపోలేను! అది నాకు చేత గాకుండా ఉంది! హూ! చూడూ! రాజమండ్రిలో కమల అనే అమ్మాయి ఉంది. నందెడు పుస్తకాలను రొమ్ముల కానించుకొని, రిక్షాలో ముడుచుకుపోయి కూర్చొని, ఐదికి వెళుతూ ఉండేది ఆ అమ్మాయిలో పరిచయం బాగా ఉండేది రామకృష్ణకు! అంటే తెలుసా! ఇంటర్ అక్కడే చదివాగా! జ్ఞాపకం ఉందా? అంత కారేజీలో నాకు స్నేహితులు లేరంటే ఆశ్చర్యంగా లేదూ? నాకు అంత పెద్ద కమల స్నేహితురాలూ ఉంటే మరి ఎందుకూ స్నేహితులు? ఓ రోజున కమల ఏమందో తెలుసా! పెండ్లి చేసుకుందామండి! దానికి పెద్ద తరంగంగూడా చేసింది! ఎప్పుడూ వంచె కట్టుకునేవాణి గాదు. వంచె కట్టుకొని రమ్మని ప్రాణం తీసింది! పేపచెట్టు దగ్గిర, వాళ్ళ దొడ్లోకి తీసుకెళ్ళి తిలకం పెట్టమంది! అందులో కల్యాణతిలకం పెట్టాలట! నవ్వు రావడం లేదూ? నేను పెట్టలేనని బతిమిలాడాను! ఊహూ వొప్పుకుంది కాదు. ఏడ్చి పెట్టించుకుంది. నాకు దండం పెట్టి మనిద్దరికీ పెండ్లియిపోయిందని సిగ్గు పచ్చి పరుగెత్తుకుపోయింది! ఆ రోజు అంతా చచ్చినా ఆవుపడలేదు. అదంతా కొత్త పెండ్లికూతురు సిగ్గును కోవాలట!

ఆదర్శ దంపతులు కావాలని కలలుకనేది ఏవేవో రహస్యాలు దినమ్మూ కొత్తగా చెబుతూండేది. ఆనందమంటే అదేనని చూపించింది. ఆ జీవితం నాడు తియ్యటి అనుభూతిలా, కమ్మటిగానంలా హృదయాన్ని కదిలించే పుస్తకంలా అయిపోయింది.

కమల ప్రేమలో నిజంగా ఉక్కిరిబిక్కిరైపోయాను. అదెల్లా మరచి పొయ్యేది ఆనందరావ్!

యం బి సీటు నాన్న నాకు తెలీకండా అనుమతి చేశాడు. కర్మం చాలక వచ్చింది. నాన్న బలవంతం చేశాడు. అమ్మ సంతోషించింది. అన్నిటికన్నా ముఖ్యంగా కమల ఉత్సాహంగా ప్రోత్సహించింది. అనాడు కమల స్వార్థపరురాలయిన నేత్రాలు నన్ను వెళ్ళమని ఆదేశించుండే చిరునవ్వుతో స్వర్గాన్నైనా కాలదన్నేస్తానని ఆనందరావ్!

కమల అంది "నీవు వచ్చేదాక ఇట్లాగే నీ కోసం ఎదురు చూస్తాను రాధనై కృష్ణా."

తియ్యతియ్యగా మాటాడుకొని బరువుగా శలవు తీసుకొని వెళ్ళి పొయ్యాను. నిజంగా నా పాలిట ప్రవాసమే అయింది నిరంతరమూ నా చెవికి "రాధనై నీ కోసం యుగాలవరకూ ఎదురు చూస్తాను" అనే కమల చెబుతున్నట్లే ఉండేది. ప్రతి శలవల్లో వచ్చేవాణ్ణే! "ఇంకెంతలే అయిపోయింది" అని తృప్తి పడేవాణ్ణే. అదో కమల ఫొటో! చూస్తావా! రేపు చూపిస్తావ్ నా దగ్గర ఉండే ఫొటోలో ఎర్ర జాకెట్ దాకా లెట్ చీర కట్టుకొని ఉంది! రంగులు అవపడవులే నీకు! చివరి సంవత్సరంలో అమ్మ పెండ్లి ప్రయత్నాలు చేస్తున్నాము అని రానింది కోర్సు పూర్తికాంది ఆ మాటే రాశాను. అయినా నా కెందుకూ? కమల తయారుగా ఉందిగా అందరిమల్లె వధువు కోసం ఎందుకు వెదక్కోవాలి? భగవంతుడే నాదో నా జోడీలోనే వేశాడుగా ఓ వధువును నీదేరా అబ్బాయి అని!

కోర్సు పూర్తి అయిపోయింది. సంతోషంతో వచ్చాను. కమల కోసం ఎన్ని సామాన్లు తెచ్చానో లెక్కలేదు ఆనందరావ్! అవ్వంతా ఇప్పటికీ పదిలంగా దాచుకున్నాను.



బ్రియూనీలో ఎండిబ్ సిహ్లూ, మార్షల్ టిటోల సంయుక్త ప్రకటనపై వారిద్దరు సంతకాలు చేసినప్పటి ఫోటో

కల్యాణ తిలకం ★

'భార్గవ'

నా ప్రయాణం తాలూకు భగ్న ముదలని చూస్తాను అప్పుడప్పుడు! అవ్వి ఎట్లా అయినా కమలకు అందచెయ్యాలని ఉంది ఆమె భర్త కోపగించి కమలకు కష్టం కలిగిస్తాడేమో నని భయం వచ్చి ఆ ప్రయత్నం ఆపేశాను!

చూడూ! ఇంటికి వచ్చానా! కమలలేదు కమల ఊరికే వెళ్ళిపోలా! పెండ్లి చేసుకొని మరీ వెళ్ళి పోయింది యుగాలవరకూ కాచి ఉంటానన్న బాసలు విస్మరించింది అప్పుడు నుండీ కమలను గూర్చి నాకేమీ తెలీదు.

కమల ఎందుకు నన్ను తృణీకరించింది ఇదే నాకు బోధగాని ఎబిల్! శ్రీ హృదయమంత నీచమా! వంచనే వారి స్నేహ పరమార్థమా! వంచితుల చూస్తూ ఓనోదిందడపేవారి సరదా? అని అనిపిస్తుంది.

కమల విషయం తెలీకుండా ఏమీ చెయ్యదలచుకోలేదు ఆనందరావ్! ఇదే అమ్మతో చెప్పాలని చాలా నాళ్లుగా అనుకునేవాణ్ణి! అందుకు తగినబలం నాకు లేకపోయింది! ఆమె చూపులకు దూరంగా వెళ్ళింది ఇందుకోసమే! దిసమ్మా పెండ్లి గొడవలు వినలేక పోతున్నాను! అని చావుబాజాల్లాగా వినిపిస్తున్నయ్! ఏం చెయ్యమంటావ్?'.

"ఉష్! ఇంతగాధ ఉందిబోయ్!!.... మరి కమల ఎక్కడుందనీ ..."

రెండు పాయలుగా చీలిన నది మళ్ళీ తప్పకుండా కలవాలి'

'పెండ్లి చేసుకున్న కమల ఇప్పటికీ ఇద్దరు ముగ్గురుకు తల్లిగా ఉంటుంది. ఆమెను కలసికొని ఏం సాధిస్తావూ? ఇదే మీ పారిన్ కాదుగా, ఇద్దరు ముగ్గురు పిల్లల తల్లులను, అమాంతంగా లవ్‌చేసి పారేసి పెండ్లాడేందుకు! ఇది మంచి ఆలోచనకాదుగా! పిసి విలిజేషన్ నిన్నట్లా ఆడిస్తూంది! అంటే! నన్నడిగితే తుక్కుప్లాన్ అంటాను! మీ అమ్మచూసిన అమ్మాయిని పెండ్లాడెయ్! హాయిగా కాలక్షేపం అవుతుంది అమ్మా సంతోషిస్తుంది. నన్నుగాని అడిగితే, నా సలహాను దండంపెట్టి కండ్లకద్దుకోమంటాను కృష్ణపక్షంలో పద్యాలు పాడుకుంటే ఏమొస్తుంది? అనుభవించతగ్గరోజులు అయిపోయాక అనుభవించే దేముంది? అనుభవంలోకి రాలేదే అని ఏడుస్తాం! ఆదిమంచి ప్లాన్ అంటావా? అసలు నిన్నుమోసం చేసిన కమలకోసం ఏడవడం బుద్ధి తక్కువ!"

'నీవూ చెప్పేది అబద్ధంగాదులే'

'అయితే ఎందుకాలస్యం."

"హాయి రహితంగా నా కమల నన్నుపిలవదు. ఆనందరావ్! ఆకారణం తెలుసుకోవాలి!"

"ఇంకేమి చెప్పేది. అట్లా అంటుంటే?"

నేను పలక్కుండా వదుకున్నాను ఆనందరావు మౌనంగా ఉండి ఎప్పుడో నిద్రపొయ్యాడు. నిశ్శబ్దంగా వయసంకరంగా నిశిలోకం మీదకు చేతులుసాపి దూకేసట్లు అనిపించింది!

ఆనాడు నా కండ్లముందు చాలాసార్లు అప్పుపించేది ఆమెతో నా కమల చిన్నోలు గోదరించేవి. ఎప్పుడూ ముఖవంచి దీనంగా మాట్లాడేది. చాలా తిక్కుపిగా? ఆమె నా ముందునుంచోని మాటాడుతూంటే నా కమల ప్రవన్నవదనంతో నా ముందున్నట్లే అనిపించేది! ఆనాడు సేహ కమలేనను. విచిత్రం!

ఈ వనికి మాలిన నడుదళ కమల శెందుకు వస్తుంది? తృప్తిగా భర్తతో ఎక్కడో ఉంటుంది ఎప్పుడయినా పాత దినల తాలూకు చాయలు మనస్సును అవరించినప్పుడు రామకృష్ణ అనే ఒకడు హృదయాన్ని ఇచ్చాడనీ, ఇప్పటికీ కలవరించి పోతూన్నాడనీ జ్ఞాపకం రాదూ? నేను జ్ఞాపకానికి వస్తే ముఖం కెంపు పడి ఏంత కాంతులతో శోభిల్లదూ? అప్పుడు ఆమె భర్త, ఏం చేసేవాడో? వచ్చి చిటికిన వేలితో నను బుగ్గలను తాకి 'ఎందుకు కమలా నిగ్గుపడుతున్నావ్?' అని అడుగుతాడు. ఆమె పెదాలు ఏమీ చెప్పలేక చలిస్తవి. ఆయన మెల్లగా దగ్గిరకువచ్చి 'ఎందుకింత కంగారు? అని మళ్ళీ ప్రశ్నిస్తాడు.

ఏం చెబుతుంది? 'రామకృష్ణ అనే మా పక్కింటి అబ్బాయి వొతి దొర్లా గ్యు డు. ఎందుకనో జ్ఞాపకానికి వచ్చేడు అని అంటుందేమో బహుశా!

ఊహూ. చెప్పలేదు. ఈ దౌర్భాగ్యుడి ప్రస్తావన అసలు రానేరాలేదు!

పోనీ నేను ఏనాడైనా మధ్యాహ్నం కుంటుకుంటూ సోఫాలో ఉండేనాడు జ్ఞాపకంవస్తే చేస్తున్నవని అని 'పాపం రామకృష్ణ ఏమయ్యాడో' అని అనుకుంటుంది. ఆ భావనతో కమల నేత్రాలు చెమ్మగిల్లుతవి! ఆ సజల నేత్రాలూ దగ్గిరే బొమ్మల పెండ్లి చేస్తున్న కూతురు సందేహం తీర్చుకునేందుకుతల్లివైపు చూసి చటుక్కున 'ఎందుకమ్మా ఏడుస్తావ్' అంటూ వొళ్ళోకిదూకి గోముగా చూస్తుంది.

'ఏవీలేదులే తల్లీ! ఏదో నలుసుపడ్డది అంతే!' అని నవ్వి పోతుంది! ఆ నవ్వు అసహజ మవుతుంది ఎసిపిల్ల అయినా అనుమానపడుతుంది తప్పకుండా. 'పోమ్మా అంతా అబద్ధం' అని మారాము చేస్తుంది అప్పుడు బిజంగా కమల ఏం చేస్తుంది? సాధారణ స్త్రీల మాదిరి కసరిపేస్తుందో? సద్వచెబుతుందో?

ఒక కథలాగా తన గత జీవితాదంతాలు వివరిస్తూంది ఆ అమ్మాయి 'ఇంకేం ఆ రామకృష్ణ ఏ మయ్యాడో చెప్పవూ అమ్మా?' అని అడుగుతుంది. ఆమె పెదాలు ఏమీ చెప్పలేక చలిస్తవి. ఆయన మెల్లగా దగ్గిరకువచ్చి 'ఎందుకింత కంగారు? అని మళ్ళీ ప్రశ్నిస్తాడు.

ఏం చెబుతుంది? 'రామకృష్ణ అనే మా పక్కింటి అబ్బాయి వొతి దొర్లా గ్యు డు. ఎందుకనో జ్ఞాపకానికి వచ్చేడు అని అంటుందేమో బహుశా!

ఊహూ. చెప్పలేదు. ఈ దౌర్భాగ్యుడి ప్రస్తావన అసలు రానేరాలేదు!

పోనీ నేను ఏనాడైనా మధ్యాహ్నం కుంటుకుంటూ సోఫాలో ఉండేనాడు జ్ఞాపకంవస్తే చేస్తున్నవని అని 'పాపం రామకృష్ణ ఏమయ్యాడో' అని అనుకుంటుంది. ఆ భావనతో కమల నేత్రాలు చెమ్మగిల్లుతవి! ఆ సజల నేత్రాలూ దగ్గిరే బొమ్మల పెండ్లి చేస్తున్న కూతురు సందేహం తీర్చుకునేందుకుతల్లివైపు చూసి చటుక్కున 'ఎందుకమ్మా ఏడుస్తావ్' అంటూ వొళ్ళోకిదూకి గోముగా చూస్తుంది.

'ఏవీలేదులే తల్లీ! ఏదో నలుసుపడ్డది అంతే!' అని నవ్వి పోతుంది! ఆ నవ్వు అసహజ మవుతుంది ఎసిపిల్ల అయినా అనుమానపడుతుంది తప్పకుండా. 'పోమ్మా అంతా అబద్ధం' అని మారాము చేస్తుంది అప్పుడు బిజంగా కమల ఏం చేస్తుంది? సాధారణ స్త్రీల మాదిరి కసరిపేస్తుందో? సద్వచెబుతుందో?

ఒక కథలాగా తన గత జీవితాదంతాలు వివరిస్తూంది ఆ అమ్మాయి 'ఇంకేం ఆ రామకృష్ణ ఏ మయ్యాడో' చెప్పవూ అమ్మా?' అని అడుగుతాడు

సమాజ, జాతీయ వికాస కార్యక్రమాలు

సన్నకారు రైతులకు, భూమిలేని నిరుపేదలకు వాటివల్ల చేకూరిన లాభాల వివరణ

1952 అక్టోబరులో ప్రారంభించబడిన సమాజ వికాస కార్యక్రమ, జాతీయ వికాస కార్యక్రమాలు ప్రస్తుతం సుమారు 6 కోట్ల 22 లక్షలమంది ప్రజలకు అనగా దేశంలోని మొత్తం గ్రామీణ జనాభాలో 6 వ వంతు మంది ప్రజలకు అన్వయింపజేయబడుతున్నాయి. కమ్యూనిటీ ప్రాజెక్టుల క్రింద ముఖ్యంగా, వ్యవసాయం, పశుపోషణ, ఖనిజరు భూములను సాగులోకి తేవడం, నీటిపారుదల సౌకర్యాలు, పాఠశాలలు, వయోజన విద్య, రోడ్లు, వార్తా సౌకర్యాలు, సహకార సంస్థలూ గ్రామీణ సంస్థలూ, మున్నగునవి అభివృద్ధి చేయడానికి కృషి జరుగుతున్నది ఈ అన్ని కార్యకలాపాలలోనూ ప్రజలు భాగస్వామ్యం వహిస్తున్నారు ప్రభుత్వం యీ కార్యకలాపాల నిర్వహణలో వారికి సర్వశక్తులూ తోడ్పడుతోంది.

ప్రభుత్వం యీ కార్యకలాపాలలో సౌకర్యం వహించి ప్రజలకు యథాశక్తిగా ఆర్థిక, సాంకేతిక సహాయం చేస్తోంది ఈ కార్యక్రమ ప్రారంభదశలో ప్రభుత్వం చేసిన సహాయంలో అధిక భాగాన్ని దక్షిణులైన వ్యవసాయదారులే వినియోగపరచుకొన్నారన డానికి సందేహంలేదు మోతుబరి రైతులకు ఎలుపురిలో పరిచయాలుండడంవల్లా, విషయ పరిజ్ఞానం వుండడంవల్లా, ఇతరులకన్నా ఆర్థిక స్థితి మెరుగుగా వుండడంవల్లా, నూతన వ్యవసాయ విధానాలను సులువుగా ఆచరణలో పెట్టగలిగారు.

మదింపు సంస్థవారు యీ కార్యక్రమ ఫలితాలను బేరీజువేస్తూ తమ నివేదికలో ఇలా వ్రాశారు. "క్రమేపీ సన్నకారు రైతులతో కూడా సంపర్కం పెరిగి గ్రామసేవకుల కార్యక్రమ నిర్వాహకుల ఎలుకులబడి వారిపై వృద్ధిఅయి వారుకూడా నూతన వ్యవసాయ విధానాలను అవలంబిస్తూ వచ్చినట్లు కనిపిస్తున్నది."

దీనినిబట్టి యీ సమాజ వికాస కార్యక్రమంలో ప్రత్యేకంగా సన్నకారు రైతులను విరుత్సాహపరిచే అంశం సాధన విధానాలలో గాని, దృక్పథంలో గాని ఏమీ లేదని సన్నకారు రైతులలో ప్రారంభదశలో కన్పించిన నిరుత్సాహం తాత్కాలికమైనదేనని మదింపు సంస్థవారు అభిప్రాయపడినట్లు స్పష్టం అవుతున్నది.

ప్రజలలో వెల్లివిరిసిన ఉత్సాహం

నిజానికి యీ కార్యక్రమం వల్ల దేశంలోని అన్ని తరగతుల ప్రజలు వెల్లడించిన హర్షోత్సాహాలను బట్టిచూస్తే, ఈకార్యక్రమంఏఒక్క వర్గానికో మాత్రమే లాభదాయి అయిందనే అభిప్రాయం ఎంత నిరాధారమైందీ వ్యక్తమవుతుంది. 1955 మార్చి మాసాంతం వరకూ భూమి రూపంగానేమి, నగదు రూపంగానేమి, శ్రమదానం రూపంగా నేమి ప్రజలు ఈ కార్యక్రమ నిర్వహణకు 10 కోట్ల 21 లక్షల రూపాయలు వెచ్చించగా ప్రభుత్వం మొత్తం 20 కోట్ల, 50 లక్షల రూపాయలు వెచ్చించింది అంటే ప్రభుత్వ వ్యయంలో దాదాపు సూటికి 50 వంతులు ప్రజలు భర్తు పెట్టారన్నమాట. అందులోనూ అస్తి, ధనదానాలకంటేవారు చేసిన శ్రమదానమే అధికం, సామాన్య ప్రజానీకానికి యీ కార్యక్రమాలు లాభకరంగా ఉండిఉండకపోయినట్లయితే, వారింత శ్రమదానం చేసి ఉండేవారు కాదనడం నిర్వివాదం. శ్రమదానం చేసినవారిలో ఎక్కువ మంది సన్నకారు రైతులు, భూమిలేని కూలీలే.

హర్షోత్సాహంగా కలిగిన లాభాలు

వ్యవసాయరంగంలో కూడా ప్రారంభ దశలో మోతుబరి రైతులకు కలిగిన లాభాలు, ప్రయోజనాలు, క్రమంగా సన్నకారు రైతులకు, భూమిలేని కూలీలకు అని వార్యంగా సంక్రమించాయి 1955 మార్చి వరకూ కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలలో 4,48 352 ఎకరాల భంజరు భూమి సాగులోకి తేబడింది. 9,95,791 ఎకరాల భూమికి అదనంగా నీటి పారుదల సౌకర్యాలు కల్పించబడ్డాయి, కొత్తగా త్రవ్విన బావులుగానీ, పాతవి మళ్ళీ బాగుచేయింపబడినవిగానీ వెరశి 32,009 వరకూ వున్నాయి, 37,49,629 మణుగుల ఎరువులు నూనె, 16 23 697 మణుగుల మేలిరకం విత్తనాలు నూనె పంపకం చేయబడ్డాయి. 1,77,784 ఎకరాల భూమిలో కొత్తగా వళ్ళతోటలూ, కూరగాయల తోటలూ వేయబడినవి. కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలలో సాధించిన వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన కొన్ని ముఖ్య వివరాలివి: ఈ అభివృద్ధికి తోడుగా అనేక చోట్ల నీటిపారుదల సౌకర్యాలు కల్పించడం వల్ల రెండు పంటలు పండించడానికి కూడా వీలైంది ఇందువల్ల అదిోత్పత్తికి తోడుగా కూలీలకు చేతినిండా పని కూడా లభించింది కొత్తగా సాగులోకి తెచ్చిన బంజరు భూములు చాలవరకు సన్నకారు రైతులకు, భూమిలేని కూలీలకే చెందినవై వుండడంవల్ల వారి ఆర్థికస్థితి ఎంతో అభివృద్ధి చెందింది.

ప్రత్యక్ష ఫలితాలు

సమాజ వికాస కార్యక్రమాల ప్రత్యక్ష ఫలితంగా పాఠశాలలు, వయోజన విద్యా కేంద్రాలు. రోడ్లు వార్తా సౌకర్యాలు, కుటీర పరిశ్రమలు అపారంగా అభివృద్ధి చెందినవి పేదలుగానీ, ధనికులుగానీ సర్వప్రజానీకానికీ యీ సౌకర్యాలు అనుభవంలోకి వచ్చేవి కాబట్టి ఇక్కడ వివక్షణకేమాత్రం అవకాశం లేదు ఈ సంవత్సరం మార్చి మాసాంతం వరకూ ప్రాజెక్టు ప్రాంతాలలో 6,658 కొత్త పాఠశాలలు ప్రారంభించబడ్డాయి. 1,789 పాఠశాలలు బేసిక్ పాఠశాలలుగా మార్చబడ్డాయి 17,165 వయోజన విద్యా కేంద్రాలు నెలకొల్పబడ్డాయి. ప్రాజెక్టు ప్రాంతాలలో 1606 మైళ్ళ నిడివిగల పక్కా రోడ్లు, 15,147 మైళ్ళ నిడివిగల కచ్చా రోడ్లు అంటే మొత్తం 16,753 మైళ్ళ నిడివిగల రోడ్లను నిర్మించడమైంది ఈ సౌకర్యాలు ధనికులకు ఎంత లాభిస్తాయో, పేదలకూ సహజంగా అంతే లాభిస్తాయి

ఇక, సమాజ వికాస కార్యక్రమమాలలో గ్రామపరిశ్రమలకు మొదటినుంచీ విశేష ప్రాముఖ్యం ఇవ్వబడుతోంది. సమాజాభివృద్ధి ప్రాంతాలలో కుటీర పరిశ్రమల అభివృద్ధి నిమిత్తం మొత్తం 1 కోట్ల రూపాయలుపైగా కేటాయించబడింది 1952-53 లో ప్రారంభమైన ప్రాజెక్టు ప్రాంతాలలో 2 కోట్ల రూపాయల వ్యయంతో సుమారు వెయ్యి కుటీర పరిశ్రమాభివృద్ధి పథకాలు అమలు జరుపబడుతున్నవి.

వ్యవసాయం వలె వారి, గ్రామ పరిశ్రమలను అభివృద్ధి చేయడం అనేక కారణాలవల్ల చాలా కష్టంతో కూడుకున్నదని పరిశోధన సంస్థలుగానీ, ప్రత్యేక సంస్థలు గ్రామ పరిశ్రమల విషయంలో లోగడ విధానాలు ఎలా రూపొందించాలో వాటిని అమలుపరచి ఏవీ ఏర్పాటైవుండలేదు ఈ అభివృద్ధి కార్యక్రమం యావత్తూ అభివృద్ధిగుగునుంచీ ప్రారంభించి కొనసాగించవలసి వచ్చింది. ఇందుకు ప్రాతిపదికగా వాణిజ్య, పారిశ్రామికశాఖ వారు నాలుగు ప్రాంతీయ పరిశోధనా సంస్థలను, అనుబంధ శాఖలను నెలకొల్పారు. అఖిలభారత ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డు అఖిలభారత చేనేత సంస్థవంటి కొన్ని సంస్థలతో సంప్రతించి గ్రామ పరిశ్రమల అభివృద్ధి నిమిత్తం ఒక సమన్వితమైన సమగ్ర కార్యక్రమంకూడా తయారుచేయబడింది

నిర్దిష్టమైన కొన్ని కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలలో కుటీరపరిశ్రమలను వేగంగా అభివృద్ధిచేయడానికి ఒక పథకాన్ని తయారు చేసి దాని ప్రకారం 25 నమూనా ప్రాజెక్టులను ప్రారంభించడమైనది. చేతివృత్తులలో శిక్షణ నివ్వడానికి ఒక కార్యక్రమం ఏర్పాటు చేయబడి ది. 1955 మార్చి మాసాంతంవరకూ ప్రాజెక్టు ప్రాంతాలలో 336 ఉత్పత్తి శిక్షణ కేంద్రాలు నెలకొల్పబడ్డాయి. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో గ్రామ పరిశ్రమలకు ఇతోధిక ప్రాముఖ్యం ఇవ్వబడుతుంది

బీదసాదల సేవ

ఈ కార్యక్రమాల ఫలితాలు కొంత తరతమ భేదం ధంతో అన్ని తరగతుల ప్రజలకు అనుభవంలోకి వస్తున్నా, పొలం లేని పేద జనానికి వీటివల్ల తగినంత అధికంగా మేలు కలగటం లేదనే మాట నిజం. ఐతే, ఈ పరిస్థితిని హఠాత్తుగా ఉన్నట్టుండి సరిదిద్దడం సాధ్యంకాదు. అదీకాక, సమాజ వికాస కార్యక్రమం ఈ లక్ష్యసాధనతో రూపొందించబడనూ లేదు. ఫలితాలు అందరికీ వీలైనంత సమంగా అందుబాటులోకి వచ్చేటట్టు చేయడానికి మాత్రం నిరంతరం కృషి జరుగుతున్నది.

భారతదేశంలో గ్రామీణ ప్రాంతాలను పట్టి పీడిస్తున్న సమస్యలు ఇన్నిన్ని కావు తిండి కొరత, నిరుద్యోగం, దారిద్ర్యం, అజ్ఞానం, అనారోగ్యం ఈ సమస్యలలో ముఖ్యంగా పేర్కొనదగినవి. వీటికి తోడు కులాల హెచ్చుతగ్గులు, ధనిక, నిర్ధనిక భేదాలు అపారంగా వున్నాయి. సమాజ వికాస కార్యక్రమాలను శ్రేయోరాజ్య స్థాపనకు పెద్దఎత్తున ప్రారంభించిన ప్రథమ కార్యక్రమంగా పరిగణించాలి. గ్రామీణ ప్రాంతాలను బాధిస్తున్న వివిధ సమస్యలను వీలైనంతవరకూ పరిష్కరించడానికి ఈ కార్యక్రమం తలపెట్టబడింది. అయితే, ఈ కార్యక్రమం స్వయంసమర్థమైనదిగాని స్వయం పంపూర్ణమైనదిగాని కాదు పంచవర్ష ప్రణాళికలో భాగంగా దీనిని పరిగణించవలసి వుంటుంది. కాబట్టి ఈ కార్యక్రమాల ఫలితాలను మదింపు చేసేటప్పుడు, ఇతర కార్యక్రమాల ఫలితాలను కూడా దృష్టిలో వుంచుకొని, సమష్టిగా లాభనష్టాలను అంచనా వేసుకోవాలి.

సన్నకారు రైతుల, భూమి లేని పేదజనం స్థితిగతులు అభివృద్ధి కావలంటే అందరికీ భూమిని న్యాయంగా పంపిణీ చేయడం ద్వారా, అనగా సమగ్రమైన భూమి సంస్కరణ ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. ప్లానింగ్ కమిషన్, భారత ప్రభుత్వం ఈ విషయాన్ని గురించి ఎంతో శ్రద్ధగా యోచన జరిపి వున్నారు. ఆయా రాష్ట్రాలలో ఈ సమస్యను పరిష్కరించడానికి అనేక రకాల సంస్కరణలు అమలు జరుపబడుతున్నాయి. అవి స్థూలంగా ఇవి:

1. మధ్యవర్తుల తొలగింపు;
2. భూమి అమరకపు విధానానికి సంబంధించిన సంస్కరణలు;

అ. భూస్వామికి చెల్లించవలసిన కట్టుబళ్ళను రాబడిలో నాలుగోవంతుకు లేదా ఐదవవంతుకు పరిమితంచేయడం.

ఆ ఒక నిర్ణీతమైన గడువులోగా కొంత మేర భూమిలో స్వంత వ్యవసాయం చేసుకోడానికి భూస్వామికి అధికారంయిచ్చి, తక్కిన భూమిలో రైతులకు శాశ్వత అక్రమణాధికారాలు కల్పించడం.

ఇ దీర్ఘ వాయిదాలమీద భూస్వామికి తగు పాటి నష్టపరిహారం చెల్లించి తమ ఆక్రమణలో వున్న భూములపై సర్వ హక్కు భుక్తాలను కైవశం చేసుకొనే అవకాశం రైతులకు కల్పించడం.

3 కమతాలకు గరిష్ట పరిమితిని నిర్ణయించడం.

4. కమతాలు చీలికలైపోకుండా నివారించడం, చీలికలను, చక్కలను ఏక ఖండాలుగా సంఘటితపర్చడం, సహకార పద్ధతిపై వ్యవసాయం మొదలైన గ్రామీణ కార్యకలాపాల నిర్వహణ. వ్యవసాయాన్ని ఈ ఎద్దతిగా సమగ్రంగా పునర్వ్యవస్థీకరించడం

అప్పుడే ఈ క్రింద పేర్కొన్న రాష్ట్రాలలో మధ్యవర్తులను తొలగిస్తూ శాసనాలు చేయబడ్డాయి ఆ రాష్ట్రాలు ఇవి: బీహార్, మధ్యప్రదేశ్, మద్రాసు, ఆంధ్ర, ఉత్తర ప్రదేశ్, అస్సాం, ఒరిస్సా, పంజాబు, పశ్చిమ బెంగాలు, మధ్యభారత్, పెప్సూ, రాజస్థాన్, సౌరాష్ట్ర, భోపాల్, ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్, వింధ్యప్రదేశ్, బొంబాయి, హైదరాబాదు రాష్ట్రాలలో కైత్వారీ మామూలు కాని ప్రాంతాలలో మధ్యవర్తులను తొలగిస్తూ శాసనాలు చేయబడ్డాయి కొన్ని రాష్ట్రాలలో అమరకపు విధాన సంస్కరణ మరికొన్ని ఇతర సంస్కరణలు ప్రవేశపెట్టబడ్డాయి కమతాలకు గరిష్ట పరిమితులను నిర్ణయించడం విషయంలో అనేక రాష్ట్రాలలో చర్చలు జరుగుతున్నాయి మానసంస్కరణల సమస్య మనదేశంలో ముఖ్యంగా పరిష్కారమయ్యేది కాదు ఎందుచేతనంటే, చిరకాలంగా జమీందారీ వ్యవస్థ మొదలైన రకరకాల అమరకపు విధానాలు ఎన్ని దేశంలో వాటిని నిర్మూలించి వాటి స్థానంలో ఇప్పుడు ప్రారంభమైన భూసంస్కరణల ఫలితంగా సన్నకారు రైతులకు భూమిలేని పేద జనానికి క్రమంగా తగినంత భూవసతి లభ్యం కాగలదని ఆశించవచ్చును.

గ్రామ ప్రాతిపదికపై ప్రజాస్వామ్యవ్యవస్థ నిర్మాణం

సమాజ వికాస కార్యక్రమంవల్ల ఆర్థికంగా ఎన్నో లాభాలు వున్నా అది ఒక్కటే పరమార్థంగా పరిగణించకూడదు దీనివల్ల ఆధ్యాత్మికంగానూ, సాంస్కృతికంగానూ కలిగే ప్రయోజనాలనూకూడా మనం లెక్కలోకి తీసుకోవాలి, కార్యక్రమ మదింపు సంస్థవారు తమ తాజా నివేదికలో ఇలా వ్రాశారు. "కమ్యూనిటీ ప్రాజెక్టులను అమలు జరుపడంలో, ప్రజాస్వామ్యం వ్యవస్థను అభివృద్ధిగుగునుంచీ పటిష్టమైన పునాదిపై నిర్మించడానికి అపూర్వమైన అవకాశం ఏర్పడింది.

భారత దేశంలో ఈనాడు ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మించడానికి ఈ కార్యక్రమం అద్భుతమైన సాధనగా ఉపయోగపడుతుంది గ్రామ స్థాయిలో సహకారసంస్థలు, పంచాయతీలు మొదలైన వివిధ ప్రజా సంస్థలను చైతన్యవంతమవు, శక్తివంతము చేయడానికి ఈ కార్యక్రమం సహాయపడుతోంది క్రమంగా గ్రామాలలోని పేద చిక్కీ కూడా ఈ సంస్థలలో ప్రవేశించి ప్రాబల్యం వహిస్తున్నారు. సభ్యత్వానికి ఆస్థిపాస్తులు కాక గుణగణాలు అర్హతలుగా ఎరిగిజీ చేయబడుతున్నాయి సామాన్య ప్రజానీకానికి ఇదివరకెన్నడూ లభించని గౌరవ మర్యాదలు ఇప్పుడు లభ్యమవుతున్నాయి ఈ అపూర్వ పరిణామాన్ని సాధించడంలో సమాజ వికాస కార్యక్రమం అమోఘంగా తోడ్పడిందనడానికి సందేహంలేదు

రాజమండ్రిలో బియ్యం ధర పెరుగుదల

నీటితీరువా హెచ్చింపు నిర్ణయఫలితమని ఆందోళన

రాజమండ్రి, జులై 14 — ఈ పట్టణంలో మూడు రోజుల క్రితం బియ్యం కుంచం రూపాయి 10 ఆణాలకు అమ్మింది. నేడు రూపాయి 12 ఆణాలు అయింది. త్వరలోనే రెండు రూపాయలు, రు 2-8-0 లవరకు ధర పెరగవచ్చునని బియ్యం వ్యాపారస్థులంటున్నారు.

ఇది నీటితీరువా హెచ్చింపు చేస్తామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ఫలితమని భావించబడుతున్నది.

(3 వ పేజీ తరువాయి)

చేసినా, ప్రజలు మాత్రం తిరుగబడినారు దేశీసైన్యముతో కూడా అసంతృప్తి ప్రబలి ఉండింది. బోబిలీ, బొరంగాబాదు తదితర స్థలాల్లో నియమింపబడిన దేశీసైనికదళములలో తిరుబాట్లు ఉండినవి. 1857 తరువాత చాలాకాలానికికూడా 1886లో జంగ్ బహదూర్ తిరుగుబాటు రామారావు బ్రిటిష్ వారి నుండి సతారాను తిరిగి రాబట్టుకొనే ఉద్దేశంతో భాల్కీలో ఒక చిన్న సైన్యాన్ని సమకూర్చాడు. 1898 తరువాత కూడా బాబా అనే అతడు బీడును దర్శించి, బ్రిటిష్‌వారిని వారద్రోలి స్వదేశీ పరిపాలనను స్థాపించాలనే దురభిప్రాయంతో ఒక చిన్న సైన్యాన్ని సమకూర్చాడు.

ఇన్ని విధాల చేసిన కృషియంతా నిష్ఫలమైనప్పటికీ ప్రజలకు విదేశీ పాలకులపై ఏహ్యభావం వారిలోగల మానసిక పరివర్తన ఎంతో ఉండింది. యీ సంఘటనలు మనకు తెలియజేస్తాయనడంలో సందేహంలేదు.

ప్రజాసహకారానికి విజ్ఞప్తి

సాధ్యమయినన్ని ఆధారాల ద్వారా విషయాలను సేకరించడానికి, యీ కార్యాలయం, హైద్రాబాదులోని ఆర్యప్రతినిధిసభ బొరంగాబాదులోని ఏకనాథ పరిశోధనా మండలి నాందేడులోని చరిత్ర సాహిత్య పరిశోధక సంఘం, ఆంధ్రసారస్వత పరిషత్తు ఇతర రాజకీయ పక్షాలవంటి ముఖ్య సంస్థలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నది. నవాబులు జాగీర్దారులు ఇందులో సహకరించి తమవద్ద ఏవైనా ముఖ్యమైన రికార్డులు ఉంటే వాటిని ఈ సంఘానికి ఎంపవలసిందని వారికి విజ్ఞప్తులు చేయబడినవి

భారతదేశంలో స్వాతంత్ర్యోద్యమ చరిత్రకు సంబంధించిన సమాచారమేదైనా ఉంటే కమిటీకి తెలియజేయవలసిందిగా కూడా ఈ ఆపీసు విద్యాసంస్థలకు మిత్రులకు గస్తీ జాబులు పంపింది. ప్రతిఫలం అంతగా బాగాలేకపోయినా కొన్ని సంస్థలు మాత్రం ఈ విషయంలో సానుభూతి చూపుతూ సహాయం చేయగలమని వాగ్దానం చేసినవి

పరిశోధకులు చేసిన పనిని పరిశీలించి అవసరమైతే వారివద్దకు సౌకర్యాలు కల్పించడం కార్యనిర్వాహక సంఘం సాధారణంగా నెలకొకసారి సమావేశమవుతుంది పరిశోధక పండితులు సాధ్యమయినన్నిసార్లు సమావేశమయి తమ నోట్సులను సరిచేసికొంటారు అందించుకొంటారు రాష్ట్రసంఘం మూడు నెలల కొకసారి సమావేశమవుతుంది వారాంతపు పరిశోధక పండితులను ఆహ్వానించడం జరుగుతుంది. ఈ రోజు బొంబాయిలో విశిష్ట సమావేశం ఏమీ లేదు. కాబట్టి ఇక్కడ ఇండియా డిప్యూటీ హైకమిషనర్ శ్రీ ఆర్.

ఆల్ ఇండియా రేడియో ముందు "టార్నాన్"

న్యూఢిల్లీ, జులై 15 — ఇక్కడ నేడు మధ్యాహ్నం ఆల్ ఇండియా రేడియో కార్యాలయం ముందున్న ఒక 40 అడుగుల వేప చెట్టుమీద "టార్జాన్" కనిపించాడు. ఒక కొమ్మనుంచి మరొక కొమ్మ మీదికి కుప్పిగంతులు వేస్తూ, చిటారు కొమ్మమీద ఒంటికాలిమీద నిలబడుతూ వున్న ఈ వ్యక్తిని చూడడానికి సమీపంలో వున్న వెస్టర్న్ టెరియట్‌నుంచి—పలహార సమయమై నందున—వందల కొలది ఉద్యోగులు, ఇతరులు గుమిగూడారు.

వదలు ఇష్టం, నడుముకు ఎర్రటి పటకా బిగించి వనచరునిలాగా, పక్షిలాగా ఎత్తిన కొడుతున్న ఆ వ్యక్తిని చూస్తున్న వారి ఆశ్చర్యం క్రమంగా ఆతడు ఎక్కడ కింద పడి ప్రాణాలు పోగొటుకుంటాడో అన్న భయంగా పరిణమించగా గుంపులోని ఒక వ్యక్తి పోలీసులకు, అగ్నిమాపక దళానికి కబురు చేశారు.

అగ్నిమాపక దళాలవారు వచ్చి విచ్చెనలు వేసి అతడిని పట్టుకొనే లోపుగా అతడు తన చొక్కాను, పటాకాను చేర్చి ఒక కొమ్మకు బిగించి కట్టి, ఎవరి సహాయమూ లేకనే కిందికి దిగాడు. పుట్టిన రోజు పండుగ దుస్తులు ధరించి వున్నాడు

తమబండి ఎక్కి కూచోమని ఫైర్ ఇంజనువారు అడిగినా, మర్యాదగా నిరాకరించి, సమీపంలోని పోలీసు స్టేషనుకు నడిచాడు.

"కళాభారతి" నృత్య కేంద్రానికి ప్రారంభోత్సవం

మద్రాసు, జులై 16 — గత ఆదివారం సాయంకాలం దక్షిణ భారత హిందీ ప్రచార సభవారి కళామండపంలో శ్రీ బి. యన్. రెడ్డిగారు "కళాభారతి"కి ప్రారంభోత్సవం జరిపారు. సుమారు రెండు నెలల క్రితం శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను శ్రీ గోపీనాథ్‌చే ప్రారంభోత్సవం జరిపిన వేసవి నృత్య పాఠశాల ఈనాడు కళా భారతిగా రూపొందింది ఈ సందర్భంలో, వేసవి నృత్య పాఠశాలకు, "కళాభారతి"కి కూడా నృత్య దర్శకులైన శ్రీ రమణరావు, శ్రీమతి సామ్రాజ్యంగార్లు తమ శిష్య బృందంతో భారతీయ నృత్యాలను ఆకట్టుకోణియంగా ప్రదర్శించారు విద్యార్థులు ప్రదర్శించిన "బృందావన" నృత్యం "పాములవాళ్లు", "సరగున పాలింపు", "తరంగం", దర్శకులు రమణరావు సామ్రాజ్యంగార్లు ప్రదర్శించిన, "కీచకవధ", "చెంచులక్ష్మి" నృత్యాలు ప్రేక్షకులను ఎక్కువగా ఆకర్షించాయి.

వేసవి నృత్యపాఠశాలను జయప్రదంగా నిర్వహించినందుకు దక్షిణ భారత హిందీ ప్రచారసభ ప్రధాన కార్యదర్శి శ్రీ మోటూరి సత్యనారాయణగారు, శ్రీ బి. యన్. రెడ్డిగారు, ప్రదర్శనకు వచ్చిన ప్రేక్షకులు శ్రీ రమణరావు, సామ్రాజ్యంగార్లను అభినందించారు.

దక్షిణ భారత హిందీ ప్రచారసభ త్యాగరాయనగరులో, సభవారి యాజమాన్యంక్రింద ప్రారంభింపబడిన "కళాభారతి"లో ప్రతిదినం సాయంత్రం శ్రీ రమణరావు శ్రీమతి సామ్రాజ్యంగార్ల దర్శకత్వం క్రింద బాలబాలికలకు శాస్త్రయుక్తమైన భరతనాట్యము, కథకళి, జానపదనృత్యాలు నేర్పబడతాయి. వలాజాపు (మైలాపూరు)లో "కళాభారతి" శాఖ ఏర్పాటు చేయబడింది.

"కళా భారతి" స్థాపించిన శ్రీ మోటూరి సత్యనారాయణగారి కళాభిరుచిని శ్రీ బి. యన్. రెడ్డిగారు ప్రశంసించారు.

పత్రికా రచయితల సంఘాధ్యక్షుని ఆగమనం

మద్రాసు, జులై 15 — వర్కింగ్ జర్నలిస్టుల ఇండియన్ ఫెడరేషన్ చతుర్థ వార్షిక మహాసభకు అధ్యక్షుడుగా ఎన్నికయిన శ్రీ బనారిస్‌దాస్ చతుర్వేది (పార్లమెంట్ సభ్యులు), సెక్రటరీ జనరల్ శ్రీ చతుర్వేది నేటి సాయంత్రం గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసు వచ్చారు స్థానిక జర్నలిస్టులు వారికి ఘన స్వాగత మిచ్చారు తదనంతరం మద్రాసు జర్నలిస్టుల యూనియన్ క్లబ్‌కు వారిద్దరువచ్చి స్థానిక పత్రికా రచయితలతో ఇష్టాగోష్ఠిగా చర్చించారు

వార్షిక సమావేశంలో పాల్గొనడానికై మిస్టర్ బోతన్ జోసెఫ్ కూడా నేడు ఇక్కడికి వచ్చారు.

రాజమండ్రి, జులై 16 — రాజమండ్రి ఫారెస్ట్ కమిషనర్ శ్రీ యన్ కృష్ణయ్య అవిశ్వాస తీర్మానాన్ని గురించి మిమినిసిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసింది. కోరుమా 22 మంది సభ్యులు రిక్విజిషన్ నోటీసుపై సంతకాలు చేసి చైర్మన్‌కు అందజేశారు కౌన్సిల్ సమావేశం ఈ నెల 26 వ తేదీన జరపడానికి నిశ్చయించబడింది.

విజయవాడ చెయిర్మన్ రాజినామా

ఆమోదిస్తూ మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

విజయవాడ, జులై 15 — విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ నిన్న మధ్యాహ్నం సమావేశమై డాక్టర్ టి. వి. యస్ చలపతి రావుగారు చెయిర్మన్ పదవికి చేసిన రాజీనామాను ఆమోదించింది.

సమావేశానికి వైస్ చెయిర్మన్ శ్రీ డి సుబ్బరామయ్యగారు అధ్యక్షత వహించారు.

సమావేశానికి 24 మంది కౌన్సిలర్లు హాజరైనారు వారిలో ముగ్గురు కమ్యూనిస్టు కౌన్సిలర్లు. ఇద్దరు ప్రజాసారీ కౌన్సిలర్లు కూడా వున్నారు మునిసిపల్ అధికారులు అందరు సమావేశానికి వచ్చారు.

మొదట డాక్టర్ చలపతిరావుగారి రాజీనామా చదువ బడింది

అంతట డాక్టర్ జంధ్యాల దక్షిణామూర్తి గారు. క్రింది తీర్మానాన్ని ప్రతిపాదించారు.

"ఈ సమావేశం డాక్టర్ టి వి. యస్. చలపతి రావుగారు చెయిర్మన్ పదవికి చేసిన రాజీనామాను సంతోష పూర్వకంగా స్వీకరించి, ఆమోదించి, రికార్డు చేస్తున్నది. మునిసిపాలిటీకి సంబంధించిన అన్ని వ్యవహారాలలోను, బయటను కూడా డాక్టర్ చలపతి రావుగారు, తన చెయిర్మన్ పదవీ కాలంలో అవలంబించిన అనుదారం, సంఘ వ్యతిరేకం. ప్రజాస్వామిక విరుద్ధం అయిన వైఖరికి లిటిగేషన్ దోషానికి ఈ సమావేశం విచారం తెలియ జేస్తున్నది."

తోడి కౌన్సిలర్లపై డాక్టర్ చలపతి రావుగారు చిల్లర విషయాలకై దావాలు వేసినందుకు తీర్మానంలో నిరసన తెలియజెయ్యబడింది, వాటిని హైకోర్టు ఇటీవల కొట్టివేసింది.

తీర్మానాన్ని శ్రీ పి. గణపతి రావుగారు బలపరచారు

అంతట ప్రజాసారీ కౌన్సిలర్ శ్రీ కొత్తూరు శ్రీ రామమూర్తిగారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ తెచ్చి, రాజీనామా లేఖపై తీర్మానం చెయ్యవలసిన అవసరం లేదని, మద్రాసు జిల్లా మునిసిపాలిటీల చట్టం 31 వ సెక్షన్ ప్రకారం కౌన్సిల్ ఎదుట రాజీనామా లేఖ పెట్టినప్పటినుంచి రాజీనామా అమలులోకి ఎలాగూ వస్తుందని తెలియజేశారు.

అధ్యక్షులు పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను తోసివేశారు. అంతట ఇద్దరు ప్రజాసారీ కౌన్సిలర్లు శ్రీ శ్రీరామమూర్తి, డాక్టర్ కె విశ్వ రామారావుగార్లు సభనుంచి బయటికి వెళ్ళిపోయారు.

తరువాత కమ్యూనిస్టు కౌన్సిలర్ శ్రీ బుర్రా సీతారాంగారు తీర్మానానికి సవరణ ప్రతిపాదించారు. తీర్మానంలోని రెండవ భాగాన్ని తీసివెయ్యవలసిందని, రాజీనామాను ఆమోదిస్తూ తీర్మానం చేస్తే చాలునని ఆయన సూచించారు. శ్రీ యు. రామచంద్ర రాజుగారు సవరణను బలపరచారు.

సవరణను వోటుకు పెట్టగా ముగ్గురు కమ్యూనిస్టు కౌన్సిలర్లు మాత్రమే దానికి అనుకూలంగా వోటు చేశారు.

19 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు. స్వతంత్రులు వ్యతిరేకంగా వోటుచేశారు కమ్యూనిస్టు కౌన్సిలర్లు సమావేశంనుంచి బయటికి వెళ్ళిపోయారు. మిగిలిన 19 మంది కౌన్సిలర్లు శ్రీ దక్షిణామూర్తిగారి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఆంధ్ర ముఖ్యమంత్రికి మద్రాసు పౌర సన్మానం

మద్రాసు, జులై 16 — ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికి 27 వ తేదీ సాయంత్రం మైలేడీస్ గార్డెన్‌లో పౌర సన్మానం చేయడానికి మద్రాసు కార్పొరేషన్ నిర్ణయించింది.

హిందూస్థాన్ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని పరిశీలించడానికై పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు 18 వ తేదీన మాస్కోతో వస్తారు.

ప్రకటన

మా లిత్రో ప్రెస్‌కు, ఎన్. ఎస్. ఎన్. సత్యశీలన్ నాడారు అర్డర్లు కాన్‌వాస్ చేసుకొంటూ, అడ్వాన్సులు వసూలుచేయుచున్నట్లు తెలియబడుచున్నది. ఎన్. ఎస్. ఎన్ సత్యశీలన్ నాడారు మా రిప్రజెంటేటివ్ కాదు. మా పేరుతో జరుపుకున్నలావాదేవీలకు మేము బాధ్యులము కామని ఇందు మూలముగా తెలియపర్చడమైనది

ఓరియంట్ లిథో ప్రెస్,
సివకాశి.

RAILWAY SERVICE COMMISSION, MADRAS.

EMPLOYMENT NOTICE NO. 20/55.

APPLICATIONS are invited for the following temporary posts on the Southern Railway.—

CATEGORY I—MACHINEMEN (for the Ticket Printing Press at Mysore and Trichinopoly) in scale Rs. 55—130:—8 posts (1 post is reserved for a Scheduled Caste candidate and 1 for an Anglo-Indian candidate). **AGE**: Between 18 and 25 years on 1-8-1955. **QUALIFICATIONS**: Passed II Form. Should pass the approved Trade Test.

CATEGORY II—COMPOSITORS (for the Ticket Printing Press at Mysore and Trichinopoly) in scale Rs. 55—130:—4 posts (One post is reserved for a Scheduled Caste candidate). **AGE**: Between 18 and 25 years on 1-8-1955. **QUALIFICATIONS**: Passed II Form Should pass the approved Trade Test and should be able to read and write Canarese and Telugu.

CATEGORY III—PROOF READERS (for the Ticket Printing Press at Mysore and Trichinopoly) in scale Rs. 55—130:—2 posts. **AGE**: Between 18 and 25 years on 1-8-1955. **QUALIFICATIONS**: Passed Matriculation or equivalent examination and have passed Lower Grade Government Technical Examination in proof reading. Should be able to read and write Canarese and Telugu.

2 Candidates should